
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :38 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఆగస్టు 02, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## ఉపరాష్ట్రపతి ఎన్నికకు
# షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...

### ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి
# ఆధారాలు
## ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** ఎన్నికల సం ఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సం ఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను మిగతా2లో...





## స్వతంత్ర సంగ్రామ కాలంలో
# పత్రికలు కృషి గొప్పది

- కానీ నేడు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న వింత పోకడలు
- నిబద్ధత కలిగిన జర్నలిస్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించాలి
- నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉంది
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవం

**హైదరాబాద్,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** స్వతంత్ర సంగ్రామ కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపి అందరినీ ఒక వేదికపైకి తేవడంలో పత్రికలు అపారమైన కృషి చేశాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు కొన్ని వింత పోకడలు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నవ తెలంగాణ దినపత్రిక 10 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి స్ఫూర్తినిచ్చే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని, అలాంటి కోవలో నవ తెలంగాణ ఒకటని ఈ సందర్భంగా అభినందించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని పత్రికలు ప్రజల పక్షాన నిలబడి చైతన్యం చేయడంలో విశేష కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాయన్నారు ఆనాటి సాయుధ రైతాంగ పోరా టంతో పాటు బాల్య వివాహాలు, కులాల మధ్య అంతరాలు, జోగినీ వ్యవస్థ, వంటి సమాజంలోని అనేక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేశాయన్నారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడిచే పత్రికల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇప్పుడు పాత్రికేయ రంగంలో కొన్ని వింత పోకడలు వచ్చాయని, తమ సంపాదనను కాపాడుకోవ డానికి, వారిని ప్రశ్నిస్తున్న వారి పట్ల అసహ్యకర భాషను ఉపయోగించి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మీడియా సంస్థలు రావడం వల్ల జర్నలిస్టు అనే పదానికి అర్థం వెతుక్కోవలసిన దుస్థితి తలెత్తిందన్నారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయ పార్టీల కోసం ముందుకొస్తున్న వారిపట్ల సమాజం నిశితంగా గమనించాలన్నారు. అలాంటి వారు వేరన్న విషయాన్ని అసలు సిసలైన మిగతా2లో...

### జాతీయ ఉత్తమ చలనచిత్ర
# అవార్డుల ప్రకటన



- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

**న్యూఢిల్లీ,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

## సిఎంకు కాళేశ్వరం కమిషన్
# నివేదిక అందచేత







## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష


ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




## గుజరాత్‌లో పర్యటించిన
# ఒమర్ అబ్దుల్లా

## సాగునీటి జలాలపై
# అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా..?
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్‌ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మిగతా2లో...

## యాదాద్రి థర్మల్ కేంద్రం
# జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం




## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు
# రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్‌ఎస్‌పై ఘాటు విమర్శలు



శనివారం,
02 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత



**హైదరాబాద్,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ-ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు- చేసిన ఈ కమిటీ- ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



**వికారాబాద్,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్ట్1(తెలుగు వెలుగు):** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు.

# స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులు ప్రజలకు తెలియజేయా ల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత కలిగిన జర్నలి స్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించి నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనల పట్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతున్న క్రమంలో జర్నలిస్టు కూడా అదే దారిలో వేగంగా పరుగెత్తుతున్నారని అన్నారు. నిజమైన జర్నలిస్టులకు, ఆ ముసుగులో వస్తున్న వారికి మధ్య ఒక లక్ష్మణ రేఖను గీయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పని జరక్కపోతే పత్రికలకే కాదు, దేశ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. జర్నలిస్టుల ముసుగు తొడుక్కుని విద్రోహ చర్యలకు పాల్పడిన సంగతి ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కొందరిని అరెస్టు చేసిన ఘటనల్లో వెలుగులోకి వచ్చాయన్నారు. సామాజిక స్థితిగతులను అర్థం చేసుకోవడం, సంక్షేమ పథకాల్లో లోటు పాట్లను సరిదిద్దుకోవడంతో పాటు పరిపాలనలో పట్టు సాధించాలంటే పత్రికల్లో విశ్లేషణాత్మక కథనాలు ఎంతో అవసరం అన్నారు. తప్పులు జరక్కుండా పరిపాలన అందించాలన్న ఉద్దేశంతో అలాంటి వాటిని నేనెప్పుడూ గమనిస్తూనే ఉంటానని అన్నారు. అబద్దాల పునాదులపైన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుంటే అది ఏదో ఒకరోజు కూలుతుందని విశ్వసించే వాడినని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, నవ తెలంగాణ సాహితీ సంస్థ ఇంచార్జి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్, పత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్ తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

## ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

## రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఆగస్ట్1(తెలుగు వెలుగు):** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు. ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.



# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

**నల్లగొండ,ఆగస్ట్1(తెలుగు వెలుగు):** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
02 ఆగస్టు 2025



# నిత్యవసర సరుకులు, భోజనాల పంపిణి




**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తిలో మంచానికి వృద్ధురాలికి,ఫైలేరియా వ్యాధి తో బాధపడుతున్న ఒక వృద్ధురాలికి 25 కేజిల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణి చేయడం జరిగింది. శుక్రవారం కీర్తి శేషులు తమలంపూడి ఆదిరెడ్డి భార్య ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం కుమారుడు తమలంపూడి గంగిరెడ్డి (గణేష్), లక్ష్మీ లావణ్య, చిరంజీవి చాతుర్య త్రివేద సహకారంతో అనపర్తి తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనా లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదరంగంలో విజేత విజయ్ కుమార్



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 01:** జహీరాబాద్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చింతల్ విజయ్ కుమార్ జిల్లా స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలో విజేతగా నిలిచినందుకు గాను శుక్రవారం ఆ శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఒక ప్రముఖ సంస్థ జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించగా విజయకుమార్ పోటీలో పాల్గొని విజేత గా నిలిచారు. చిన్ననాటి నుండి చదరంగం పట్ల ఆసక్తి ఉండడంతో తాను ఈ పోటీలో పాల్గొని విజయం సాధించినట్లు వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్ విజేతగా నిలవడం పట్ల డిప్యూటీ ఇ ఇ లు జనార్దన్ రావు, రాజ్యలక్ష్మి, సుజాత, ఎ ఇలు జానకిరామ్, శ్రీనివాస్, రవీందర్, లలిత, జగన్నాథ్, పాండు, కార్తీక్, తేజశ్రీ, శ్రీలత, అలేఖ్య, సాయి కృష్ణ, సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, అనిల్, గంగాధర్, చందన, లావణ్య, గిరి, శంకరయ్య, రామారావు, శంకర్, శివరాజ్, బషీర్, రఘు యెన్నం, జహీర్, అనిరుధ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 1 తెలుగు వెలుగు :**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని అనంతగిరి గుట్ట మీదుగా వికారాబాద్ వస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కి అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించి వెనువెంటనే కాన్వాయ్ ను ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవసరమైన ప్రధమ చికిత్స అందించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అంంబు లెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశించారు.ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి కాన్వాయ్ ను ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి ని ప్రశంసించారు.



# చెత్త వేర్వేరుతో పర్యావరణ పరిరక్షణ : డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ, చెత్త నుంచి సంపాదనను సృష్టించే విధానాన్ని గ్రామ ప్రజలకు పెదపూడి డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి వివరించారు.శుక్రవారం కాకినాడ జిల్లా పెదపూడి మండలం గంగ్రేడు కొత్త కాలనీలో ఉదయాన్నే డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి పర్యటించి చెత్తను వేరు చేయడం ద్వారా మనం పర్యావరణాన్ని రక్షించవచ్చు మరియు సహజ వనరులను సంరక్షించవచ్చునితడి చెత్తను కంపోస్ట్ చేయడం ద్వారా ఎరువుగా ఉపయోగించవచ్చని ఇది భూమిని సారవంతం చేస్తుందని తెలిపారు. చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడానికి మన సమాజానికి సహాయపడటానికి మీ వంతు కృషి చేసినట్లు అవుతుందని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ను ఆహ్వానించిన ఓల్డ్ లింగంపల్లి శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు



శేరిలింగంపల్లి ఎల్పిజి క్రికెట్ గ్రౌండ్ పక్కన ఓల్డ్ లింగంపల్లి గ్రామం శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆగస్టు ఆదివారం మూడో తేదీన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల మహెూత్సవాన్ని నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వాన పత్రికతో మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మన్నించి భేరి రామచందర్ యాదవ్ గారు ఖచ్చితంగా వస్తానని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని సకల జనులు సంతోషంగా ఉండాలని వారు వారి రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ అమ్మవారి కరుణ కృపా కటాక్షాలు పొందాలని అన్నారు ఆహ్వానించినా యూత్ సభ్యులు అందెల అభిరామ్ యాదవ్, ముల్లపాటి గిరీష్ కుమార్, కొయ్యడ మనిష్ యాదవ్, శ్రీశైలం, రాఘవేంద్ర, అశోక్ కుమార్, సంతోష్, మరియు యువజన నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం: మంత్రి నిమ్మల రామానాయుడు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కేవలం నెలకే రూ.3 వేల కోట్లు వరకు వ్యయం చేయడమే దీనికి నిదర్శనమని తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం దుప్పలపూడిలో నూతనంగా మంజూరైన వితంతు (స్పౌస్) పెంచల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ పండగ వాతావరణాన్ని తలపిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా పింఛన్ అందజేస్తుండటం ప్రజల పట్ల ఆయనకు ఉన్న అనురాగం చాటుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం నెలకు మూడు వేల కోట్ల చొప్పున ఏడాదికి రూ.30 వేల కోట్లు కేవలం పెన్షన్ల పైనే ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. భాగస్వామి పెన్షన్లు రూ.4 వేలు చొప్పున మొత్తం 1,09,000 మందికి మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. పింఛన్లతోపాటు అన్నా క్యాంటీన్, తల్లికి వందనం, మూడు ఉసిత గ్యాస్ సిలిండర్ లు వంటి పథకాలు అమలులో ఉన్నాయని మంత్రి చెప్పారు. ఆగస్టు 2 నుంచి రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు జమ కానున్నాయని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి నిమ్మల చెప్పారు. కూటమి ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య రీతిలో పనిచేస్తుందని ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం రూరల్, పెద్దాపురం ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# మూలారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన కుటుంబం,కూటమి నేతలు





**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి పురస్కరించుకుని చిత్ర పటానికి ఆయన సతీమణి నల్లమిల్లి సత్యవతి,కుమారుడు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మనుమడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, మనుమరాలు డాక్టర్ నల్లమిల్లి సనాతని పూలమాలవేసి నివాళు లర్పించారు.శుక్రవారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వగృహంలో మూలారెడ్డి చిత్రపటానికి కుటుంబ సభ్యులు నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నేతలు రామవరంలో గల మూలారెడ్డి విగ్రహానికి పూలమాల నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మూలారెడ్డి అభిమానులు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బరితెగిస్తున్న కామాంధులు

**● అధికారుల కింద పనిచేయాలంటేనే భయమేస్తుంది మహిళా సిబ్బంది లా ఆరోపణ... ● ఇలాంటి వాళ్లపై చర్యలేవి...**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి తిరుపతి:** తెలుగు రాష్ట్రాల్లో కామాంధులు రోజు రోజుకు బరితెగి స్తున్నారు. తాజాగా ఒక కామాంధుడైన ఎమ్మార్వో తోటి మహిళా వి ఆర్వో ను కొన్ని రోజులుగా వేధిస్తూ అడ్డంగా దొరికిపోయాడు. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో జరగగా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఇక అసలు విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలోని ఒక కామాంధుడైన ఎమ్మార్వో కొద్ది రోజులుగా నాయుడుపేటలో నివాసం ఉంటున్న మహిళ వీఆర్వోను లైంగికంగా వేధిస్తూ వస్తున్నాడు. 'మీ ఇంటికి వస్తా.. కోడి కూర వండి పెడతావా.. అలాగే అడిగింది ఇస్తావా.. అని ప్రతిరోజు మెసేజెస్ పెడుతూ ఉన్నాడు. అంతటితో ఆగకుండా బరితెగించి నేరుగా వి ఆర్వో ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్లిన ఎమ్మార్వో బట్టలు విప్పి.. నా కోరిక తీర్చాలంటూ వీఆర్వోను వేధిస్తూ ఉండగా, వెంటనే మహిళ వీఆర్వో తన తల్లికి ఫోన్ చేసి సమాచారం అందించింది. ఇక వెంటనే రంగంలోకి దిగిన ఆమె తల్లి అతడికి బడితెపూజ చేసింది. ఎమ్మార్వోను చిక్కిందే సందు అని... చితక బాధిపెట్టింది. తోటి మహిళా ఉద్యోగి రాలి పై ఒక బాధ్యత తెలిసిన ఎమ్మార్వో ఇలా చేయడమేంటని ప్రతి ఒక్కరు కూడా ఆగ్రహానికి గురవుతున్నారు. ఇలాంటి వారికి పోలీసు అధికారులు సరైన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు. వీఆర్వో తల్లి వెంటనే రావడంతో సరిపోయింది కానీ లేదంటే ఎమ్మార్వో చేతిలో వీఆర్వో బలి అనే హెడ్డైన్ వాడాల్సి వచ్చేదని... ఆ తల్లి ధైర్య సాహసాలకు సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరూ సలాం కొడుతున్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**● రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధినీ ఆకర్షించి ● గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన పలు పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ సభ్యత్వ స్వీకరణ**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వయంగా పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నారని రాష్ట్ర ఎంబిసీ చైర్మన్ జెరిపేటి జైపాల అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్, హనుమంత్ ల ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనను మెచ్చి ప్రజలు స్వయంగా పార్టీలో చేరుతున్నారన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా చేరడం చూస్తేనే అర్థమవుతుంది ప్రభుత్వ పని తీరు అన్నారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రాజు, హనుమంతు, శ్రీనివాస్, భీమ్ రాజ్, నవీన్, విజయ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ హైదరాబాద్ ప్రముఖ యాదవ సంఘం సంస్థాపకులు శ్రీ అశోక్ యాదవ్, ప్రముఖ బిల్డర్ శ్రీ ప్రసాద్ యాదవ్ గారి ఆహ్వానం







భాగ్యనగర్ హైదరాబాద్ ప్రముఖ యాదవ సంఘం సంస్థాపకులు శ్రీ అశోక్ యాదవ్ మరియు ప్రముఖ బిల్డర్ శ్రీ ప్రసాద్ యాదవ్ గారి ఆహ్వానం మేరకు గొల్ల పద్మావతి గోల్ల ప్రసాద్ గారి ప్రథమ పుత్రిక శ్రీ దివ్యను చిట్టిబోయిన సరస్వతి చిట్టిబోయిన రవీందర్ యాదవ్ ప్రథమ పుత్రుడు గజేందర్ యాదవ్ వివాహ వేడుక జెడి కన్వెన్షన్ శంషాబాద్ లో నిర్వహించారు. చిట్టిబోయిన అశోక్ కుమార్ యాదవ్, చిట్టిబోయిన లలిత బాయి, ప్రకాశ్ యాదవ్ ఆహ్వానం మేరకు వివాహ మహెూత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేఏసీ చైర్మన్ శ్రీ బేరి రామచంద్ర యాదవ్ మరియు మంత్రివర్యులు శ్రీకృష్ణ యాదవ్ గారు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శంషాబాద్ జెడి కన్వెన్షన్ హాల్లో మల్లిక గార్డెన్ లో జరిగిన బిల్డర్ గొల్ల ప్రసాద్ గొల్ల పద్మావతి గారి ప్రథమ పుత్రిక వివాహెూత్సవానికి బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్, మాజీ మంత్రివర్యులు శ్రీకృష్ణ యాదవ్ గారు, మాజీ ఎంపీపీ రాములు యాదవ్ గారు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జర్నలిస్ట్ పాండు యాదవ్ , సాయిలు హాజరై వధూవరులను నిండు నూరేళ్లు హాయిగా చల్లగా బ్రతకాలని ఆశీర్వదించడం జరిగింది. ముఖ్యంగా అశోక్ యాదవ్ గారు మరియు బిల్డర్ ప్రసాద్ గారు వారి బంధువులు మిత్రవర్గం అందరినీ ఆహ్వానిస్తూ స్వాగతం పలుకుతూ వేదికపై కనిపించారు. వివాహ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్యాండ్ మేళాలతో పాటల సందడి మహిళా మణులు కోలాటాలు యువత క్రేజీ ఆటలు , బాల బాలికల ఆరాటంచూడ ముచ్చటగా స్టేజ్ మొత్తం కిటకిటలాడుతూ వివాహం ఘనంగా గొప్పగా జరిగింది. హైదరాబాద్ పుర ప్రముఖులు , 33 జిల్లాల నుండి ఎంతోమంది పెద్దలు ప్రముఖ రాజకీయ నాయకులు యాదవ సోదర సోదరీమణులు బంధువులు మిత్రులు మరియు అమ్మాయి అబ్బాయి వాళ్ళ ఆహ్వానితులు అశేష జనం బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం గొప్ప విశేషం. హాజరైన ప్రముఖులు పెద్దలు యాదవ బంధువులందరూ వధూవరులను దీవిస్తూ భగవంతుడు చల్లగా చూడాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ జాతీయ యాదవ్ మహాసభ కార్యదర్శి అయిలబోయిన రమేష్ యాదవ్ గారితో పాటు బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆంధ్ర ప్రదేశ్ బిసి సమాఖ్య ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు కుమార్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ పాండు యాదవ్ మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు బంధుమిత్రులు పెద్దలు, అభిమానులు అందరు హాజరై వధూవరులను ఆశీర్వదించి భోజన తాంబూలాలను నూట ఒక్క వంటకాలను ఆస్వాదిస్తూ స్వీకరించి ఆనందంగా పాల్గొనడం జరిగింది. వధూవరుల జంట చూడ ముచ్చటగా పెళ్లి అంగరంగ వైభవంగా గొప్ప ఘనంగా జరిగింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఓకే భవనంలో మూడు హాస్టళ్లా ..

● ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

● బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు..




షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అలాగే ఒకటే భవనంలో మూడు హాస్టల్స్ నడుస్తా ఉన్నాయి దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు ప్రభుత్వం వేరు వేరు హాస్టల్ భవనాలు కేటాయించి వసతుల ను కల్పించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల భద్రత కోసం వాచ్మెన్లను నియమించాలని కోరారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థుల ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకులు తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులకు గత ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, హరీష్, సుఫన్, అయాన్, అనస్, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇళ్ళ మొదటి విడత బిల్లుల మంజూరుతో హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**లబ్ధిదారులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్‌కు సన్మానం**



ప్రజా ప్రభుత్వంలో పేదలకు మాట ఇచ్చిన ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా మొదటి విడత బిల్లలు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే శంకర్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇళ్ళు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతూ సొంత ఇంటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఇక ముందు కూడా ప్రభుత్వ సహకారం పేద ప్రజల పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిలీప్ కుమార్, గంగనామోని సత్తయ్య, గంద్రతి సాయి మరియు లబ్ధిదారులు కొక్కు చంద్రమ్మ, నాగులపల్లి లక్ష్మి, మిద్దెగూడెం శ్యామలమ్మా, షాహీన్ బేగం, కొక్కు సుజాత, నందిగామ రమేష్, గంద్రతి శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

● యూరియా, డిఎపి కొరత లేకుండా చూడాలి




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖరీఫ్ సీజన్‌లో యూరియా, డిఎపి కొరత లేకుండా చూడాలని అశ్వారావుపేటలో తహశీల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నానిర్వహించి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా




సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి గొంది లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఇతరా మంత్రులు అధికారులు యూరియా, డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని కాని వాస్తవానిక దీనికి భిన్నంగా ఉందన్నారు. సహకార సంఘాల, డిసిఎ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని, కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా, తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని దీంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మరో వైపు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియా కోట ఇవ్వడానికి అనేక ఇబ్బందులు గురిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా నడ్డా వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు రావాల్సిన యూరియా కోట సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతు సంఘాలు కలిసి ఐక్య ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే అరకొర అయినా రుణమాఫీలు వెంటనే రైతులకు ఇవ్వాలని రైతు భరోసా అందని రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్, కంగాల వెంకటేష్, కంగాల కన్నయ్య, పండ ముత్యాలు, నాగేశ్వరావు, సోయం రాజులు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పౌజ్ పింఛన్ల మంజూరు పట్ల కృతజ్ఞతలు




**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతనంగా వితంతు (స్పోజ్) పింఛను పొందుతున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం "పులగుర్త"కు చెందిన తోటకూర భవాని మాట్లాడుతూ "నా భర్త గుండెపోటుతో అకాల మరణం చెందడం వల్ల మా కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని పిల్లలను పోషించుకోవడం కూడా కష్టంగా మారిందని అటువంటి సమయంలో వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నాని చెప్పారు.అధికారులు వెంటనే స్పందించి నాకు పింఛను మంజూరు చేశారని నేడు ఇంటి వద్దే పింఛను అందుకోవడం జరిగిందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పింఛన్ మా కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట ఇస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని ఆమె అన్నారు.అదే విధంగా అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురంకి చెందిన కడియం వీరవేణి మాట్లాడుతూ నా భర్త మరణానంతరం మా కుటుంబానికి ఆదాయ మార్గం లేకుండాపోయిందని దీంతో వితంతు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోగా త్వరితగతిన స్పందించి పింఛన్ ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పింఛన్ మంజూరు కావడం పట్ల వీరవేణి కృతజ్ఞతలు తెలిపారు.

# పటేల్ రోడ్డుకు మహర్దశ..

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య చొరవ..

● కాంగ్రెస్ మున్సిపాలిటీ సీనియర్ నాయకుల సహకారంతో..



షాద్‌నగర్ పట్టణం పటేల్ రోడ్డు కాలనీలో ప్రధాన రహదారి దారుణ స్థితిలో గుంతల మాయంగా ఉండటం వలన స్థానికులు పిల్లలు ముసలివాళ్ళు నడవటానికి రాకుండా వాహన దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పటేల్ రోడ్ వేదికగా ఇతర నాలుగు కాలనీలు,చుట్టుపక్కల గ్రామాలకు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్ పూర్తిగా అధ్వాన్నంగా మారింది.అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకాళ్ల చెన్నయ్య గారి ప్రత్యేక చొరవతో పరిష్కారానికి అడుగులు వేశారు. మిషన్ భగీరథ లైన్ కలెక్షన్లు పూర్తిచేయడంతో పాటు, చటాన్ పల్లి రైల్వేగేట్ నుండి గ్రంథాలయం వరకు పటేల్ రోడ్డులో సుమారు రూ. 1.05 కోట్లు వ్యయంతో 8.5 మీటర్ల వెడల్పుతో నాణ్యమైన సిమెంట్ రోడ్డుకు నాంది పలికారు.ఈ సందర్భంగా 20 వ వార్డ్ కాంగ్రెస్ యువ నాయకుడు నీరటి వాసు మాట్లాడుతూ"మా ఎమ్మెల్యే గారు మాటలకంటే చేతలకే ప్రాధాన్యం ఇస్తారు అన్నది మరోసారి నిరూపితమైంది. లికాలనీ వాసుల తరపున ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా ఈ కార్యక్రమంలో కట్ట గిరి, సౌండ్స్ అశోక్, గుండ్ల శ్రీశైలం,నందు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# సిసి రోడ్లకు శంకుస్థాపన ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతనంగా మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.5 కోట్లతో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్న తరుణంలో కొమ్ముగూడెం గ్రామంలో పనులు పూర్తయిన రెండు హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. అనంతరం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను పరామర్శించి మెరుగైన వైద్యం అవసరం ఉంటే తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, మన్నెం అప్పారావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగవైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రావణమాస రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు అంగరంగవైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ క్రమంలో అమ్మవారి గుడిలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు, సుమంగళీ స్త్రీలచే కుంకుమ పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తదుపరి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు, సత్యమూర్తి దేవస్థానం ప్రెసిడెంట్ ముత్త సుమకర్, మోహన్ గంగాధర్‌రావు, వైకుంఠం, సత్యనారాయణ, రాము తదితరుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలను జరిపారు.

# ఫరూఖ్ నగర్ మండలం నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన జయమాలిని

**- విఓఏ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం**



రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం మహిళ సమాఖ్య నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన జయమాలిని.ఆమెకు మండల విఓఏ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి బొకే ఇచ్చి స్వాగతం చేశారు. కొందుర్గ్ మండలం నుండి బదిలీపై వచ్చారు. అలాగే కొత్తగా ఎన్నికైన మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి సులోచన, కోశాధికారి అలివేలునీ అకౌంటెంట్, ఆపరేటర్నీ కూడా విఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొయినుద్దీన్, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, రాజు నాయక్, లక్ష్మీ, అమరావతి, లావణ్య, సుమిత్ర, మంజుల, శిరీష, స్వప్న, మహేశ్వరి, రేష్మ, శివాని, సరోజ, భవానీ, అనిత, లావణ్య, చిట్టి , మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని ప్రజాభవన్‌లో ఫిర్యాదు

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 01:** రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్లో మాజీ మంత్రి చిన్నారెడ్డికి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు టియు జేఏసీ నాయకులు సంగిశెట్టి క్రిస్టఫర్, ఈతాప మల్లేశం, గడ్డమీది పరశురాములు, మెమోరాం డం సమర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అనేకమంది అమరులయ్యారని మరికొంతమంది కేసుల పాలయ్యారని వారిని గుర్తించడానికి వెంటనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
శనివారం, 02 ఆగస్టు 2025


# కలిసుందాం.. మన ఉపాధిని కాపాడుకుందాం..

● తెలంగాణ కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాకిటి నాగరాజు

● తెలంగాణ, షాద్ నగర్ కమిటీల ఎన్నిక..



మనకు తెలిసిన ఉపాధి మీద ఇతర ప్రాంతాల వ్యక్తులు కన్ను వేశారు.. మన పొట్ట కొట్టి వాళ్ళ జేబులు నింపుకుంటున్నారు.. దీనిని కలిసికట్టుగా ఎదిరిద్దాం.. మన ఉపాధిని కాపాడుకుందాం.. అని తెలంగాణ కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాకిటి నాగరాజు అన్నారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు అంచరాములు ఆధ్వర్యంలో పట్టణంలో ఈ సంఘం కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి ప్రభుత్వ పరమైన అభివృద్ధి పనులలో స్థానిక కార్మికులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరమని అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని వివరించారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్ణీత రేట్ల ద్వారా అందరూ పనిచేసేలా కట్టడి చేసి సంఘాన్ని పటిష్టం చేయడం జరిగిందని, ఇక్కడ కూడా సంఘంలో ప్రతి ఒక్కరూ నిర్ణీత రేటుతో పనిచేయాలని సూచించారు. జోన్ ల వారిగా అధ్యక్ష కార్యదర్శులను ఏర్పాటు చేసి ఆయా కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టామని తెలిపారు. ఈ సంఘం ద్వారా కార్మికులకు ప్రాణాపాయం ఏర్పడిన, ఇతర సమస్యలు వచ్చిన లక్ష రూపాయల వరకు పరిహారం అందించేందుకు సంఘం సిద్ధంగా ఉంటుందన్నారు. అదేవిధంగా కార్మికుల కుటుంబ సభ్యులకు లేబర్ కార్డులు, ఆయుష్మాన్ కార్డులు, సంక్షేమ పథకాలలో అర్హత వంటివి సంఘం ద్వారా చేపడుతామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా త్వరలో రెవెన్యూ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సమస్యలు వివరిస్తామన్నారు. ముఖ్యంగా ఆర్టిఓ అధికారుల ద్వారా ఏర్పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు అంచరాములు మాట్లాడుతూ ఉపాధిని నమ్ముకున్న స్థానిక కార్మికులకు న్యాయం చేసేలా పోరాట తత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీని, షాద్ నగర్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. **తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇదే..** తెలంగాణ కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ సంఘాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా వాకిటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బీసం గోపాల్, జాయింట్ సెక్రటరీగా పుట్ట భరత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పరుశురాం, తిరుపతయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, పవనపుత్ర, గొడ్డలి రాజు, రంగయ్య, ఆనంద్, గొడ్డలి రాజేష్ లు ఎన్నికయ్యారు.**షాద్ నగర్ కమిటీ..** షాద్ నగర్ కమిటీకి సంబంధించి అధ్యక్షుడిగా అంచరాములు, ఉపాధ్యక్షులుగా ఎం. గోపాల్, కేతావత్ గోపాల్, ఎం .శంకర్, కే .గోపాల్, ఎం. హరి, ఎం. కృష్ణ, శేఖర్ రెడ్డి, అంచరాజు, ఎం .రాంజీ, కే .రాంజీ లు ఎన్నికయ్యారు..

# పర్యావరణ పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ ముందడుగు

● ఒక మనిషికి ఒక చెట్టు" నినాదంతో ఏఐఎస్ఎఫ్ కార్యక్రమం ● ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం



పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తోడ్పడేలా కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పిలుపునిస్తూ.... జిల్లేడు మండల కేంద్రంలోని చౌదరిగూడ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం చెట్టు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను ఆకుపచ్చగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశ్యంతో వివిధ జాతుల మొక్కలు నాటబడ్డాయి. ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్ఫూర్తిని రగిలించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ ...ప్రతీ మనిషి బాధ్యతగా కనీసం ఒక చెట్టు నాటి దాన్ని పరిరక్షించాలన్నారు. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు వృక్షాలు ప్రధాన ఆయుధమని, ప్రకృతి సమతుల్యత కోసం చెట్లు అనివార్యమని చెప్పారు. ఇది ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఏడాది వర్షాకాలంలో నిరంతరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు ఏఐఎస్ఎఫ్ నేతలు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ...విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడ తాయని,చెట్టును నాటడమే కాకుండా దాన్ని పరిరక్షించే బాధ్యతను కూడా వారు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులే ఎప్పటికప్పుడు మొక్కలను పర్యవేక్షణ చేస్తూ వాటి ఎదుగుదలపై నిత్యం శ్రద్ధ వహించాలని సూచించారు. ఒక మనిషికి ఒక చెట్టు అనే నినాదాన్ని శబ్దింపజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, టీచర్స్, సుశీల, శిరీష, స్వప్న, పార్వతి, వాణి,కళ్యాణి, భానుచంద్రిక, శంకర్ గౌడ్, కుషాల్, శ్రీనివాస్, నరేందర్, సాయి తదితర ఉపాధ్యాయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లెడ్ చౌదరిగుడా మండల నాయకులు శివ, జాకీర్, అల్తాఫ్, చంద్రశేఖర్,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# అధికారులారా ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి

● మాకు అన్యాయం చేయొద్దు

● జిల్లేడు చౌదరిగుడ రెడ్ హిల్స్ వెంచర్ బాధితుల ఆందోళన

● షాద్ నగర్‌లో బాధితుల ధర్నా




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరి గూడెం మండలం లాల్ పహాడ్ వద్ద గత 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వెంచర్ పై అధికారులు విధించిన స్టేతస్కో నిర్ణయం సముచితం కాదని వెంటనే నిబంధనను ఎత్తివేసి పేదలు కొనుక్కున్న ఇళ్ల స్థలాలకు అనుమతి ఇవ్వాలని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు మిట్టె బాలరాజ్ వీరయ్య రమేష్ జంగమ్మ మల్లమ్మ వీరమని కృష్ణయ్య నర్సింలు పుష్పమ్మ గోపాల్ చంద్రశేఖర్ మహేందర్ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్ ద్వారా ప్లాట్లను కొన్నామని అయితే కొంతమంది దీనిపై దౌర్జన్యం చేసి తమకు ఇండ్ల స్థలాల్లో నిర్మాణాలు జరగకుండా అన్ని విధాలు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో తమ స్థలాలను యంత్రాల ద్వారా చదును చేయించారని అప్పట్లో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా కేసులు కూడా కొంతమంది పై నమోదయ్యాయని తెలిపారు. అయితే గతంలో మూడు పర్యాయాలు కోర్టులో ప్రతివాదులు కేసులు వేసినప్పటికీ అవి వీగిపోయాయని మళ్లీ మరో కేసు వేసి కాలయాపన చేస్తున్నారని దాని అడ్డంగా పెట్టుకుని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ఏకపక్షంగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా స్టేటస్కో విధించారని ఆరోపించారు. పద్మారం ప్రాంతంలో డ్యాం నిర్మాణం జరిగితే తమ ఇల్లు మునుగుతాయని అప్పట్లో భూములు అన్ని అప్పో సప్పో చేసి లాల్పహాడ్ వద్ద రెడ్ హిల్స్ వెంచర్లో ఇండ్ల స్థలాలు కొన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని వివాదం చేసి అధికారులు తమాషా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఓ నాయకుడు తమ ఇండ్ల స్థలాల హద్దులను చెరిపేసి ఆజమాయిషి చలయించారని దౌర్జన్యం చేశారని ప్రస్తుతం వారే ఇదంతా కుట్ర నడుపుతున్నారని అధికారులు వారి మాటలు పట్టించుకోని తమకు ఇండ్ల నిర్మాణాలు చేసుకోకుండా నిబంధనలు విధించారని వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

# అక్రమ మైనింగ్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కొరడా

● ఐదు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్

● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 1 తెలుగు వెలుగు :**జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ సింగ్ తండా శివారులో అక్రమ ఎర్ర రాయి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ రోజు మెరుపు దాడి చేసి అక్రమంగా తవ్విన ఎర్ర రాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసీబీలను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి ఎటు వంటి అనుమతులు లేకుండా ఇసుక,రాతి, మట్టి,ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట పరంగాకఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపినారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం: మేడిపల్లి సత్యం

**గంగాధర, ఆగస్టు 1:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం మృతి చెందగా వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుం టామని హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం (50000/-) యాభైవేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యుల కు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం.

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

● షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"

● షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 35 లక్షల 28వేల రూపాయల చెక్కుల పంపిణీ

● ఆరు మండలాల్లో 62 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా కల్పిస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 62 మంది 35 లక్షల 28వేల రూపాయల చెక్కులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే రేవంత్ రెడ్డి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండనిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం వేల కోట్లను ఖర్చు చేస్తుందని వెంటనే బాధితులకు ఉపశమనం కల్పిస్తూ నగదును వారి ఖాతాల్లోకి జమా చేస్తుందని అన్నారు. నందిగామ మండలంలో ఐదు మంది లబ్ధిదారులకు 2 లక్షల 23 వేల రూపాయలు, కేశంపేట మండలంలో 9 మంది లబ్ధిదారులకు 3 లక్షల 20, వేల 500 రూపాయలు, కొందూరులో 10 మంది లబ్ధిదారులకు 4లక్షల 96వేలు, ఫరూక్ నగర్ మండలంలో 13 మంది లబ్ధిదారులకు 6లక్షల 41వేల 500 రూపాయలు, షాద్ నగర్ టౌన్ లో 6మంది లబ్ధిదారులకు 7లక్షల 21వేల రూపాయలు, కొత్తూరులో 11 మంది లబ్ధిదారులకు 6లక్షల 35వేలు, జిల్లేడు చౌదరి గూడెం మండలంలో 5 మంది లబ్ధిదారులకు 2లక్షల 41 వేలు, ఇంకా మరి కొంతమందికి 2లక్షల 50వేల రూపాయల చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మొత్తం 62 మందికి 35లక్షల 28వేల రూపాయల చెక్కుల పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేష్, కొందుర్గు మండల పార్టీ నాయకులు, చౌదరి గూడ మండల పార్టీ అధ్యక్షులు రాజు, ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, కొత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, లింగారెడ్డిగూడెం అశోక్, కృష్ణారెడ్డి, జంగారి రవి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలు

**నిర్వహించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 1 తెలుగు వెలుగు:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొటాలగూడ మాజీ సర్పంచ్ రాఘవన్ నాయక్ జన్మదిన వేడుకలను వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో రాఘవన్ నాయక్ ని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాం నాయక్, మాలే లక్ష్మణ్, దీపు, సందీప్, సర్వరాజ్, వెంకట్, పెండ్యాల అనంతయ్య, జిలాని, బాదం అశోక్, బషీర్, విజయ్ నాయక్, కల్కుడా ప్రభాకర్, గంగూలి, రమేష్ నాయక్, జబ్బార్, సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పీకర్‌కు మెమోరండం

- **సర్వనుపల్లి ప్రాజెక్ట్,కోటపల్లి ప్రాజెక్టులకింద ఉన్న కాలువలు తూములు మరమ్మతులు చెయ్యాలి**
- **రైతులకు సాగు నీరు అందించాలని సిపిఎం జిల్లా బృందం**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 1 తెలుగు వెలుగు:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని మండలంలో ఉన్న ప్రాజెక్ట్ లు సర్వాన్ పల్లి ప్రాజెక్టు కింద 3300ఎకరాలకు, 13వందల ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇస్తున్నారు. 8 గ్రామాలకు సాగు నీరు 3300 ఎకరాలకు అందించాలని, అందుకు ప్రాజెక్ట్ కింద కాలువల నిర్మాణం పూర్తిగా రిపేర్లో ఉన్నవి. గత అనేక ఏండ్లుగా నీళ్ళు రుదగ పోతున్నవి కాలువలు పుటికలు లీకేజీల తూములు మరమ్మతులు చేపట్టాలి. కోటపల్లి ప్రాజెక్టుల కింద రెండు మండలాలకు 15గ్రామాలకు 10వేల ఎకరాల వరకు సాగునీటి ఇవ్వాలి. కానీ 6వేల ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు. ప్రాజెక్ట్ కింద కాలువల నిర్మాణం చేపట్టి సాగునీరు అందించాలనీ ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. సిపిఎం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల కింద రైతులతో మాట్లాడి కాలువల చుట్టూ గ్రామాల్లో పర్యటన చేసి సమస్యలతో కూడిన మెమొరాండం స్పీకర్ కి ఇవ్వడం జరిగింది ఈ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, చెరువులు చుట్టు ఉన్న చెరువు శిఖం భూములను సీలింగ్ భూములు కబ్జాకు గురౌతు ంది చుట్టు అడ్డుపెట్టి భూములు కాపాడాలి. చెరువుల చుట్టూ అక్రమంగా వెళుతున్న రిసార్టు పై చర్యలు తీసుకోవాలని రిసార్ట్ లో చనిపోన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలని కోరుతున్నాము సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, సుదర్శన్ తదితరుల పాల్గొన్నారు.

## గౌడ జనా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో

# గీత కార్మికుడి కుటుంబానికి పరామర్శ

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు గొడిశేల శ్రీరాములు అకాల మరణం చెందగా గౌడ జన హక్కుల పోరాట సమితి ( మోకుదెబ్బ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుల్లపెల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాద కరమైన గీత వృత్తిలో నిత్యం అనేక మంది గీత కార్మికులు మృత్యువాత పడుతున్నారు అని, వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతకు సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన గీత కార్మికుడు శ్రీరాములు కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, గడ్డమీది బిక్షపతి గౌడ్, దూది వెంకటాపురం గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల వినయ్ గౌడ్, గొడిశాల కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలీ

- **యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 01:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజుకి ఓపికి గాను ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# ఎన్కౌంటర్ చేయాలని చూశారు రాజాసింగ్ సంచలన కామెంట్...

- **నేను ఏ కార్యక్రమం చేపట్టిన 144 సెక్షన్ పెట్టేవారు...**
- **మతమార్పిడి చేస్తే అడ్డుకునేవాడిని...**
- **కాంగ్రెస్ సహాయములో ఎప్పుడు ఒక గొడవ జరిగేది..**
- **ఎన్కౌంటర్ చేయకుండా కాపాడింది పోలీసు అధికారి రాజా సింగ్ సంచల నిజలు..**
- **హిందువుల కోసం ధర్మం కోసం ఎప్పుడూ ముందుంటా**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ వెల్లడించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్కౌంటర్ చేయాలని ప్లాన్%దీ% చేశారని రాజాసింగ్ తెలిపారు. "నన్ను, నాతో పాటు ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్కౌంటర్‌చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్ కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. నా గురించి ఆ పోలీసు అధికారికి తెలియదు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తామని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్ కౌంటర్ చేస్తారని.. "ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి." అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్కు ఆ పోలీసే స్వయంగా "రాజాసింగ్ను ఎన్కౌంటర్ చేయబోతున్నారు." అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికిఫోన్ చేశారు. అలా ఎన్కౌంటర్ నుంచి బయట పడ్డామని రాజాసింగ్ సంచలన విషయాలు బయటపెట్టారు.

# విజయవంతంగా ముందుకు సాగిన ఆర్టీసీ టూరిస్ట్ బస్సు.

- **టీజిఎస్ ఆర్‌టిసి బస్సులో యాత్రలకు బయలుదేరిన టూరిస్టులు.**
- **విశాఖపట్నం, అన్నవరం, సింహాచలం, సామర్లకోట పలు దైవ క్షేత్రాలకు వెళ్లిన సూపర్ లగ్జరీ బస్సు**




**తొర్రూరు ఆగస్టు 1:** జూన్ 27న తెలంగాణ రాష్ట్రంలోని టీ జీఎస్ ఆర్టీసీ బస్ డిపోల నుండి పుణ్యక్షేత్రాలు చూసేందుకు సూపర్ లగ్జరీ బస్సులను విహారయాత్రలు,పుణ్యక్షేత్రాలు తీసుకు వెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా ఆర్టీసీ అధికారులు తీసుకు న్న నిర్ణయాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ రీజనల్ లోని తొర్రూర్ టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపో డిఎం పద్మావతి పలు పుణ్యక్షేత్రాలు తిరిగేందుకు సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఎవరైనా సరే కోరుకున్న ప్రాంతానికి బస్సులను సమకూర్చడం జరుగుతుందని తెలియపరిచారు. వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు, దైవదర్శనం పుణ్యక్షేత్రాలకు బస్సులను ఇవ్వడం జరుగుతుందని టీ జి ఎస్ ఆర్ టి సి బస్సు అంటేనే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తుందని ఇలాంటి సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ కూడా వినియోగించుకోవాలని డిఎం కోరారు. గత నెలలో ఒక టూరిస్ట్ బస్సు కిన్నెరసాని, భద్రాచలం, మారేడుమిల్లి ప్రాంతాలకు వెళ్లి విజయవంతంగా తిరిగి వచ్చిందని అన్నారు. గురువారం రాత్రి 10 గంటలకు విశాఖపట్నం అన్నవరం సింహాచలం విజయవాడ సామర్లకోట పుణ్యక్షేత్రాలకు బస్సు వెళ్లడం జరిగిందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. మరో బస్సు ఆగస్టు 15 షిరిడి,నాసిక్,శనిసింగాపూర్, అజంతా,ఎల్లోరా, పలు ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవుతుందని ఆర్టీసీ అధికారులు సూచనప్రాయంగా వెల్లడించారు.

# జేఎన్ఎస్‌లో తాత్కాలికంగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు నిర్ణయం





- **స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ ఆగస్టు 01:** హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు అంతర్జాతీయ ప్రమాణాల తో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను స్టేడియంలో వసతి సౌకర్యాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలనీ అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే వెంటనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తో త్వరిత గతిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఈ ఆగస్టు నుండే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. బిసిసిఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, అలాగే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అందులో భాగంగానే జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని తాత్కాలికంగా ప్రారంభించడానికి ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జేఎన్ఎస్ ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చెయాలనీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలోనే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ, కుడా, మున్సిపల్ అధికారులు, నాయకులు, కోచ్ లు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**రామాపురం ఆగస్టు 01:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో కొత్త పెన్షన్లు మంజూరు కావడం ఆనందదాయకంగా ఉందని రామాపురం మండల తెలుగుదేశం యువ కెరటాలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రామాపురం మండలంలోని నల్ల గుట్టపల్లి గ్రామానికి కొత్తగా 11 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు అయ్యాయని గత ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వితంతు వికలాంగ వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయడంతో నిరుపేదల్లో ఆనందానికి అవధులు లేవని కొత్తగా పింఛన్ అందుకుంటున్న పింఛన్దారులు కూటమి ప్రభుత్వానికి చేతులు జోడించి నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో అయోధ్య పురం పట్టాభిరెడ్డి లయన్ అంజనారెడ్డి, చిలేకంపల్లి శివారెడ్డి, దేరంగుల శ్రీనివాసులు, డాక్టర్ శ్రీనివాసులు, సూరం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




**రాయచోటి జులై ఆగస్టు 01:-** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు ని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నేడు 218285 పింఛన్లను అందిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల నుండి 3987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని గత నెల వరకు 2,14,298 పింఛన్లు అందజేయబడేవని ఈ నెల నుండి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,18,285 పింఛన్లను ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే అందజేయబడుతున్నాయన్నారు.

# మంత్రి దుర్గేష్‌ను కలిసిన ప్రొద్దుటూరు జన సైనికులు



**ప్రొద్దుటూరు ఆగస్టు 01:-** కడప జిల్లాలోని గండికోటను పర్యటించి ప్రొద్దుటూరు లో బసచేసిన సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరు జన సైనికులు కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు షేక్ జిలాన్ బాషా మంత్రి ని శాలువతో సన్మానించి, ప్రొద్దుటూరు లో జనసేన పార్టీ బలోపేతం గురించి మరియు కమిటీల నిర్మాణం గురించి చర్చించారు. అదేవిధంగా జనసేన నాయకులు మాదాసు మురళీ కూడా రాష్ట్ర టూరిజం మరియు సినీమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ ని మర్యాద పూర్వకరంగా కలిశారు. అదేవిధంగా ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు కూడా కలిశారు. మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి కొన్ని సమస్యలను తెలపగా ఆయన త్వరలో అధిష్టానికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మెగా అభిమానులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# నమో నారసింహ స్వాతి నక్షత్రం సందర్భంగా నృసింహ స్వామికి విశేష పూజలు



**ప్రొద్దుటూరు ఆగస్టు 01:-** నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని ఆలయాలలో స్వామి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లోని సుదర్శన నరసింహ స్వామి వారికి, సినీహబ్ సమీపంలోని, మండల పరిధిలోని నరసింహాపురం లో వున్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి మూల విరాట్టులకుప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పా లంకరణ, పూజలు, మహా నివేదన, మహా మంగళహారతి నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. అనంతరం నరసింహాపురం లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరద

**● వరదరాజులరెడ్డి ఆరోగ్యం పరిస్థితిపై చంద్రబాబు ఆరా**



**ప్రొద్దుటూరు ఆగస్టు 02:-** జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొ నేందుకు శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కడప విమానాశ్రయంలో కలిసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపారు.

# నేడు అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి ఆగస్టు 01:-** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ .... అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్, పేదరికం లేని సమాజం-పి-4 కార్యక్రమం, ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం పై మాట్లాడుతూ ఆగస్టు రెండున రైతుల ఖాతాలలో నగదు బదిలీ కార్యక్రమం జరుగుతుందని అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై సమీక్షిస్తూ అన్నా క్యాంటీన్లలో ఆహారం నాణ్యత క్యాంటీన్ నిర్వహణ మునిసిపాలిటీ లలో చెత్త సేకరణ మహిళలకు పోలీసులు అందించే భద్రత మాదకద్రవ్యాల సమస్య లేకుండా చేయడం వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నీటి వనరుల మరమ్మత్తు పునరుద్ధరణ కార్యక్రమం లో జిల్లాలలోని నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# పండుటాకులకు భరోసా డాక్టర్.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**● టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష**



**రాయచోటి ఆగస్టు 01:-** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పండుటాకులకు,వితంతువులకు, వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం నాడు అయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధిలో వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు ఇస్తున్నారని చెప్పారు.అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. అలాగే గత వైసిపి. ప్రభుత్వంలో ఆగిపోయిన. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించడమే కాకుండా రాజధాని అమరావతిని అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు.దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా పలు రంగాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తోందన్నారు.అలాగే మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తూ మసీదుల్లో పనిచేసే ఇమామ్ లు,మౌజన్ లకు జీతాలు ఇవ్వడమే కాకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కుటుంబం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తుంటే అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయడం,రాజధాని అమరావతిని నిర్మించడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 2029 లో తిరిగి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు సికిందర్ బేగ్. గయాస్ మహబూబా అలీ ఖాన్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ దేవరాయల జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలి


**● మంత్రి దుర్గేష్‌ను కోరిన ప్రొద్దుటూరు బలిజ సంఘం నాయకులు**



**ప్రొద్దుటూరు ఆగస్టు 01:-** శ్రీ కృష్ణ దేవరాయల వారి జయంతి వేడుకలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి దుర్గేష్ కు ప్రొద్దుటూరు బలిజ సంఘం నాయకులు విన్నవించారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు గండికోట పర్యటన లో భాగంగా ఆయనతో పాటు విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రొద్దుటూరు కు వచ్చిన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ బలిజ సంఘం పెద్దలు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల వారి జయంతి వేడుకలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చేయాలని మరియూ గండికోటలో శ్రీ కృష్ణ దేవరాయల వారి 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. అందుకు కందుల దుర్గేష్ ఆగస్టు 6వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించి ఖచ్చితంగా ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు మంచి రాజా, గౌరవాధ్యక్షులు గుమ్మటమయ్య, సెక్రటరీ జయ శంకర్, ఉపాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, తుపాకుల చంద్రమౌళి, తాల్లమా పురం శివ, జాయింట్ సెక్రటరీ చంద్ర శేఖర్, రిటైర్డ్ ఎస్సై శంకర్, సంఘ సభ్యులు తోట చంద్ర శేఖర్, విశ్వనాథ్, యాజ్ఞ, తోట విజయ్, మెడికల్ సురేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యపు కవచంలో దర్శనమిచ్చిన వాసవి మాత

**● వేంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్**



**వేముల ఆగస్టు 01:-** శ్రావణమాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ముత్యపు కవచంలో వాసవి మాత దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తెలిపారు.ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన,మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ మూర్తి అమ్మవారిని ముత్యపు కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు.రాత్రి ఆలయంలో అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు.అలాగే మహిళలు కుంకుమ పూజ,వాసవి అష్టోత్తరం, లక్ష్మీ అష్టోత్తరం పఠించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువ సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మృధుల,హేమలత,కళావతి,వరలక్ష్మి,కవిత,ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

**రాయచోటి టౌన్ ఆగస్టు 01:-** ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే




ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రత్నం, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే



**గుంటూరు ఆగస్టు 01:-** బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

# జిల్లాలో 3 వేల 502 మందికి వితంతువులకు కొత్తగా పెన్షన్ లు మంజూరు

- **జిల్లాలోని 2,39,491 మందికి**

### రూ.103.97 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

**పత్తికొండ ,కర్నూలు ఆగస్టు 01:-** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 3,502 వేల మందికి వితంతువులకు కొత్తగా పెన్షన్ లు మంజూరు చేసి, ఇందు కోసం పెన్షన్ మొత్తం రూ.1.40 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో గౌరమ్మ, రామాంజినమ్మ, షేకమ్మ, సంజమ్మ, రంగమ్మ, మద్దిలేటమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 491 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.97 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీన సరైన సమయంలో అత్యధిక భాగం పెన్షన్ పంపిణీ మన జిల్లాలోనే జరుగుతుందన్నారు. భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించినట్లయితే వెంటనే వితంతువు పెన్షన్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా జిల్లాలో కొత్తగా 3 వేల 502 మందికి వితంతువు లకు పెన్షన్ లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 2583 మందికి, పట్టణ ప్రాంతాల్లో



919 మందికి కొత్తగా వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ కలెక్టర్, ఎమ్మెల్యే వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కొంతమంది తమకు పెన్షన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారి నుండి దరఖాస్తులు తీసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి. పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన, మధ్యాహ్న భోజనం, పుస్తకాల పంపిణీ గురించి ఆరా తీశారు. 6 వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రతి రోజు మీకు మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా? మీరందరూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తున్నారా? భోజనం రుచిగా ఉందా? యూనిఫాం లు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, షూస్ ఇచ్చారా? టీచర్లు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని, స్కూల్ లోనే భోజనం చేస్తున్నామని, భోజనం బాగుందని, యూనిఫామ్, బుక్స్ ఇచ్చారని, ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెప్తున్నారని విద్యార్థులు సమాధానమిచ్చారు. 4 వ తరగతి గది కి వెళ్ళి పిల్లలకు ఇంగ్లీష్ పాఠాలు బోధించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ, భోజనం రుచికరంగా ఉండేలా చేయాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కట్టెల పొయ్యి తో వంట చేయడం చూసి గ్యాస్ స్టవ్ తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరం

### - జిల్లా నాయకులు శ్రీధర్ యాదవ్



**నెల్లూరు ఆగస్టు 01:-** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరమని జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 17 నూతన వితంతు పెన్షన్ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నడూ చేయని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటి వద్దకే పంపిణీ చేయడంతో వారి సంతోషానికి అవధులు లేవని అన్నారు. అనంతరం శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో వితంతువు పెన్షన్ లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు దేవరాజు నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్,, బుజ్జి బాబు రెడ్డి, జయరామి రెడ్డి, తుకారాం రెడ్డి, దామోదర్ రెడ్డి, అఖిల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రికి సాదర వీడ్కోలు



**జమ్మల మడుగు ఆగస్టు 01:-** మండలం గండి కోట లో స్టేక్ హోల్డర్స్ మరియు ప్రాజెక్ట్ డెవలపర్స్ సమావేశం ముగింపు అనంతరం గండి కోట లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కడప విమానాశ్రయం నకు బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రి కి సాదర వీడ్కోలు పలికిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, మైదుకూరు, కమలా పురం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు వీడ్కోలు పలికారు.

# ఆగస్టు 20-25 తేదీల్లో ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి: వెంకట రాములు పిలుపు

**వేముల ఆగస్టు 01:-** స్థానిక కార్యాలయంలో జరిగిన సిపిఐ వేముల మండల సమితి సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ సిపిఐ సంస్థాగతంగా శాఖలు, మండలాలు, పట్టణాలు, నగరాలు ఏరియాలు, జిల్లాల మహాసభలు పూర్తి చేసుకొని ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ఉద్యమం, ప్రస్తుత రాజకీయ, సామాజిక సమస్యలపై చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2014 ఎన్నికల్లో నరేంద్ర మోడీ యువతకు ఇచ్చిన హామీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, విదేశీ బ్యాంకుల్లో నల్ల ధనం తీసుకువచ్చి ప్రజలకు పంచుతామన్న హామీల అమలు గాలికొదిలేశారన్నారు. మోదీ 11సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారన్నారు. దేశంలో 1శాతం ఉన్న బడాబాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్పొరేట్లకు మోదీ ఊడిగం చేయడం తప్ప దేశ ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి లౌకిక రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయడం, మనుస్మృతి విధానాలతో పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అని తెలిపారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని, రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ




విమర్శించారు. విద్యుత్ చార్జీల తగ్గింపు కోసం, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, నాడు జగన్, ఆదాని చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని.. ఆగస్టు 5వ తేదీన పులివెందుల విద్యుత్ AD కార్యాలయం వద్ద జరిగే ఆందోళనను విజయవంతం చేయాలన్నారు.. ఆగస్టు 23న ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభల ర్యాలీ , బహిరంగ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, వేముల మండల కార్యదర్శి చాంద్ బాషా, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష , ఓబయ్య ,సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరికీ నష్టం కలగకుండా అందరికీ న్యాయం జరిగేలా చేస్తాం: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఆగస్టు 01:-** నగరంలోని గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఎవ్వరికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడం పై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, దుకాణ దారులతో కమిషనర్ సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. పలువురు దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడైతే కూలిపోయే పరిస్థితి ఉందో అక్కడ మరమ్మత్తులు చేయించాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ హథీరాంజీ మఠం ను ఐఐటి తిరుపతి కి చెందిన నిపుణులు పరిశీలించి రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని 10 జోన్లుగా విభజించడం జరిగిందని అన్నారు. ఇందులో జోన్ 10 మరమ్మతులు చేయాలని, గాంధీ రోడ్డు వైపు, నార్త్ వెస్ట్ కార్నర్లు పడగొట్టి పునర్నిమాణం చేయాలని తెలిపారని అన్నారు. ఈ ప్రజాప్రతినిధులు, షాప్ యజమానులతో సమావేశం నిర్వహించామని అన్నారు. రానున్న వర్షా కాలంలో ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపడతాని అన్నారు. కూల్చివేసిన ప్రాంతంలో ఎవరి షాపులు వారికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజాప్రతినిధులు, దుకాణదారులు అభిప్రాయాలను, ఐ ఐ టి నిపుణుల నివేదిక



కలెక్టర్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర మఠం ఏ.డి.బాపిరెడ్డి, ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ సురేంద్ర బాబు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీసీపీ ఖాన్, సర్వేయర్లు కోటేశ్వర రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్



**కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు**

**త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం**

**ఘరానా మోసగాడు జగన్**

**మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు**

**చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది**

**సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు**

**జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**జమ్మలమడుగు ఆగస్ట్ 01:-** చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.

**చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం** 'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

**నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు** 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రినీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**జగన్ ఘరానా మోసగాడు** 'వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి... ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్** 'పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది' అని సీఎం తెలిపారు.

**రేపే అన్నదాత సుఖీభవ** '2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే రేపు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు.

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం** జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.

---

# మేనేజ్మెంట్ విభాగపు ఫలితాల్లో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల

## విద్యార్థుల అద్భుత విజయం

**రాయచోటి ఆగస్టు 01:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, అగ్ర స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ,బి. అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు,ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు,డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకుసాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత మరియు కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణలు మరియు పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులకు పఠనంలో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం సాధించడానికి కృషి తప్పనిసరి అని, ఈ విజయవంతమైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు.శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని,ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాల కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని వారు తెలిపారు.



---

# తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం


**ఉరవకొండ ఆగస్టు 01:-** తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణం లోపదో వార్డు లోని అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్స వాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవజాత శిశువులకు ముర్రుపాలు సంపూర్ణ ఆరోగ్యనిస్తాయన్నారు.శిశువు జన్మించిన గంటకి తల్లిముర్రుపాలు తాగించాలని సూచించారు.ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలన్నారు.తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరు నెలల తర్వాత శిశు ఆరోగ్యం కోసం అదనపు పోషకాహారం ఇవ్వాలని సూచించారు.తల్లి పాల ప్రాముఖ్యత వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.అంగన్వాడివర్కర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



---

# దోమల నివారణకు గంబూషియా చేపలు: సిహెచ్‌ఓ లక్ష్మీదేవి

**ఉరవకొండ ఆగస్టు 01:-** వజ్రకరూరు మండలంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా శుక్రవారం వైద్య అధికారి డాక్టర్ తేజస్వి, సర్దార్ వలి ఆదేశాల మేరకు 10వేల గంబూషియా చేపలను కుంటలు, నీటి నిల్వలలో వదిలారు. అనంతపురం ఫిషరీస్ శాఖ నుంచి చేపలను తెప్పించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, సిహెచ్‌ఓ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు భారతి, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, ఆశా కార్యకర్తలు కళావతి, ప్రభావతి, పంచాయతీ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.



# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...ఫోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

**• వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి • సంబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన**




**న్యూఢిల్లీ,ఆగస్ట్1:** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్‌ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు– నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# మీ ఆలోచనలే మిమ్మల్ని నిర్దేశిస్తాయి



మీకు వచ్చే ఆలోచనలే మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడతాయి. అంటే మీ జీవితకాలంలో మీరు నేర్చుకున్న పాఠాలు, విలువలు, మీరు బాల్యంలో తీసుకున్న శిక్షణ మొదలైనవన్ని మీ జీవితకాలంలో ఎదో ఒక సందర్భంలో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలోకి తీసుకొని వెళతాయి. ఒకవేళ మీరు అలాంటి స్థానంలో లేరు అంటే అది మీ అభ్యాసన లోపం కాదు. మీరు శిక్షణను సరిగ్గా ఉపయోగించుకోలేదని అర్థం. ఓ జాలరి నివసించే ఊరిలో ఒక కోటీశ్వరుడు కూడా ఉండేవాడు. జాలరి ప్రతిరోజు సముద్రంలో వేటకి వెళ్ళి వలకి చిక్కిన చేపలను అమ్ముకొని వచ్చిన డబ్బులతో పిల్లల్ని పోషించుకునేవాడు. అలాగే కోటీశ్వరుడు తన దగ్గర వున్న డబ్బుమీద నియంత్రణ లేకుండా విపరీతంగా ఖర్చుపెట్టి వున్నదంతా పోగొట్టుకొని జాలరి ఇంటి పక్కన వున్న ఓ ఇంట్లోకి మారుతాడు.ఆ పేదరికంలో వున్న జాలరితోపాటు ఇతను కూడా రోజు సముద్రంలో చేపల వేటకి వెళ్ళేవాడు. పేదజాలరి వలకి చిక్కిన చేపల్ని తన దినచర్యలో భాగంగా అమ్ముకొని కాలం వెళ్ళదీసేవాడు. అతని ఇంటి పక్కన వున్న మరొక జాలరి మాత్రం తన వలకు చిక్కిన చేపల్ని అమ్ముకొని వాటి ద్వారా వచ్చిన డబ్బుల్ని తన కుటుంబ అవసరాలుపోను మిగిలినవి పొదుపు చేసుకునేవాడు. ఇలా రోజులు గడుస్తున్న కొద్దీ పేదజాలరి పేదవాడిలాగే ఉండిపోయాడు. పేదజాలరి ఇంటి పక్కకు మారిన మరొక జాలరి మాత్రం తను పోగేసుకున్న డబ్బులతో చిన్న చిన్న పడవలను, మరబోట్లను కొని ఇంకా ఎక్కువగా చేపలు పట్టి కోట్లకు అధిపతిగా మారుతాడు. చూశారా పేదరికంలో వున్న జాలరి పేదవాడిగానే మిగిలిపోతే కోటీశ్వరుడిగా వుండి డబ్బు మీద నియంత్రణలేక పేదవాడిగా మారి జాలరి ఇంటి పక్కకు వెళ్ళి మళ్ళీ కోటీశ్వరుడిగా మారతాడు.ఇక్కడ కోటీశ్వరుడు తన స్వయం కృతాపరాధం వల్ల పేదవాడిగా మారి మళ్ళీ తను సంపాదించిన చిన్న మొత్తంలో దాచుకొని వ్యాపారాన్ని విస్తృతం చేసి రెండోసారి మళ్ళీ ధనవంతుడయ్యాడు. మరి పేద జాలరి మాత్రం అలా ఆలోచించలేకపోయాడు. అలా మీరు కూడా పేదజాలరి లాగే ఆలోచించాలనుకుంటే అది మీ ఇష్టం.

# ఐక్య ప్రతిఘటనే మార్గం



ట్రంప్‌తో కౌగిలింతల వల్ల భ్రమలు తప్ప నికరమైన ప్రయోజనం ఏమీ లేకపోయిందన్నమాట. టారిఫ్‌ల విషయమై భారతదేశంతో ఒకవైపు చర్చలు ఇంకా జరుగుతండగానే, తమ వైపు నుంచి 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ప్రకటించివేసారు. తమతో ఒప్పందాలు చేసుకోవటానికి ప్రపంచ దేశాలకు ఆయన విధించిన 90 రోజుల గడువు నేడు (ఆగస్టు 1) ముగియవలసి ఉంది. తను గడువు విధించింది ఏప్రిల్ 2న. మిగిలిన దేశాల విషయం కొద్ది సేపు అట్లుంచితే, భారత ప్రభుత్వం వెంటనే చర్చలకు సంసిద్ధత ప్రకటించింది. వాణిజ్య మంత్రి పీయూస్ గోయెల్, ఆయన శాఖ అధికారులు పలుమార్లు వాషింగ్టన్ వెళ్లి అమెరికా అధికారులతో చర్చలు జరిపారు. గడుపు సమీపిస్తుండగా గత వారం రోజులలో వచ్చిన వార్తలను బట్టి, పలు అంశాలపై అంగీకారం కుదరగా, వ్యవసాయోత్పత్తులు, పాడి ఉత్పత్తుల వంటివి కొన్ని ఇంకా మిగిలిఉన్నాయి.ఆ చర్చలు ముగిసేలోగా, ఇప్పటికే అంగీకారం కుదిరిన వాటితో మొదట ఒక 'మినీ ఒప్పందం' ప్రకటించగలరని ట్రంప్ కూడా అటువంటి సూచనలు చేసారు. కాని, ఇంతలోనే అకస్మాత్తుగా అన్ని విధాలైన ఉత్పత్తులపై 25 శాతం సుంకమని ప్రకటించారు. దీనిపై భారత ప్రభుత్వ స్పందన ఈ వ్యాసం రాసే సమయానికి పూర్తి వివరాలతో ఇంకా తెలియవలసి ఉంది గాని, ట్రంప్ నిర్ణయం తప్పక ఆశ్చర్యాన్ని కలిగించి ఉంటుంది. అయితే, ఎపుడు ఏమి చేస్తారో, తిరిగి ఏమాట ఎపుడు మార్చుకుంటారో తెలియదనే పేరు అమెరికా అధ్యక్షునికి టారిఫ్‌లే గాక అన్ని విషయాలలో ఇప్పటికే కలిగింది గనుక, ఈ విషయంలోనూ రానున్న రోజులలో మార్పు ఏమైనా ఉంటుందేమో చూడాలి. లేదా, అన్ని సరకులపై 25 శాతమన్నది చాలా ఎక్కువ గనుక, ఇది ఇండియాను ఒత్తిడి చేసేందుకు ఉద్దేశించిన ఎత్తుగడ అయినా కావచ్చు.ట్రంప్ మొదట అన్ని దేశాలపై మూకుమ్మడిగా సుంకాల హెచ్చింపును ప్రకటించినపుడు ఆస్థాయి వేర్వేరు దేశాలపై వేర్వేరు విధాలుగా ఉంది. 20 శాతం, 30 శాతం నుంచి మొదలుకొని, అత్యధికంగా చైనాపై 245 శాతం వరకు వెళ్లి, అంతలోనే 145 శాతానికి తగ్గారు. చర్చల క్రమంలో అందరిపైనా మార్పులు ఉండవచ్చునని సూచిస్తూ, ఏ మార్పులు ఏట్లున్నా బేసిక్ హెచ్చింపులు మాత్రం 10 శాతమని, అంతకన్న ఎవరికీ తగ్గింపు ఉండదని ప్రకటించారు. దానిని బట్టి, అమెరికాకు ఇండియా "మిత్ర" దేశం అయినందున, బహుశా మనకు 10 శాతానికి లేదా 15 శాతానికి పరిమితం కావచ్చునన్న ఆశాభావాలు ఉండేవి. కాని, మిత్రత్వానికి, ఆర్థిక వ్యవహారాలకు సంబంధం లేదని ట్రంప్ ఇపుడు తేల్చి చెప్పారు. అయినా, భారతదేశం కన్న అతి సన్నిహితం, నాటో సైనిక కూటమిలోనూ భాగస్వాములు అయిన యూరోపియన్ యూనియన్, కెనడాలనే మినహాయించని ట్రంప్ మనకు ఏవో మినహాయింపులు ఇవ్వవచ్చుననే ఆశాభావమే ఒక దురాశ అనాలి.అప్పటికీ ఎవరికి ఏవైనా భ్రమలు ఉంటే, ఈ ప్రకటనతో తీరిపోయి ఉండాలి. ట్రంప్ చెప్పిన మాటలను ఒకసారి యథాతథంగా గమనించండి: "ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇండియా మాకు మిత్రదేశమే అయినా ఇరువరి మధ్య గల వాణిజ్యం స్వల్పమే. అందుకు కారణం ఇతర దేశాల నుంచి దిగుమతిలపై వారి సుంకాలు చాలా ఎక్కువ. ప్రపంచంలోనే ఎక్కువ సుంకాలు వేసే దేశాలలో ఇండియా ఒకటి. అంతేగాక, సుంకాలతో సంబంధం లేకుండా రకరకాల దిగుమతి ఆంక్షలు విపరీతంగా ఉంటాయి. అదిగాక, తమ ఆయుధాలలో ఎక్కువభాగం రష్యా నుంచి ఖరీదు చేస్తారు. చమురును రష్యా నుంచి భారీగా ఖరీదు చేసే రెండు దేశాలలో చైనాతోపాటు ఇండియా కూడా ఉంది. ఇదంతా, ఉక్రెయిన్‌లో హత్యాకాండ ఆగాలని అందరూ భావిస్తున్న సమయంలో జరుగుతున్నది. ఇవేవీ మంచి పనుల కావు.అందువల్ల భారతదేశం ఆగస్టు 1 నుంచి 25 శాతం సుంకాలు చెల్లిస్తుంది. అదిగాక, రష్యా నుంచి ఆయుధాలు, చమురు కొనుగోలు చేస్తున్నందుకు పెనాల్టీలు కూడా ఉంటాయి'. విశేషం ఏమంటే, ఇండియా అమెరికా కలిసి శ్రీహరికోట నుంచి ఒక ముఖ్యమైన ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజునే ట్రంప్ ప్రకటన వార్తలు వెలువడ్డాయి. ట్రంప్ ఈ విధమైన చర్యలపట్ల ఆశ్చర్యం కలగటం ఎప్పుడో ఆగిపోయింది గనుక ఈవిషయం వదలివేద్దాం. ఇతరత్రా ఆయన ప్రకటనను పరిశీలించినపుడు కొన్ని విషయాలు దృష్టికి వస్తాయి. ఏదేశం ఏమేర సుంకాలు విధిస్తుందన్నది వారి ఆర్థిక పరిస్థితులు, విధానాలపై ఆధారపడి ఉంటుంది. అదే విధంగా దిగుమతి ఆంక్షల విషయం. అమెరికా వంటివి గణనీయంగా అభివృద్ధి చెందిన దేశాలు కాగా, ఇండియా మొదలైనవి వందల సంవత్సరాల పాటు వలస పాలనలకు, నయా వలసవాదానికి గురవుతూ వెనుకబడినటువంటివి. వారు ఏమేర సుంకాలు, ఆంక్షలు విధించినా అమెరికాకు వారికి మధ్య ఆర్థిక వ్యత్యాసాలు దశాబ్దాల తర్వాత కూడా అదే విధంగా ఉన్నాయి.



# అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు.ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడదని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

# 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

## అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్ 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్

ఇంగ్లాండో తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్



లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

# టెస్టు ఫార్మాట్‌లో రాణించిన కరుణ్ నాయర్

భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్‌లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం.ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్‌లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు.మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు



83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు.2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్‌పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు.జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023-24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023-24 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024-25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్‌లో చోటు దక్కింది.33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు, ఇందులో ఒక ట్రిపుల్ సెంచరీ ఉంది. అతని టెస్ట్ కెరీర్ సగటు సుమారు 38.84. టెస్ట్ క్రికెట్‌తో పాటు, కరుణ్ భారత్ తరపున 2 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఇందులో 46 పరుగులు సాధించాడు. దేశీయ క్రికెట్‌లో కర్ణాటక తరపున అతను అసాధారణ ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో స్థిరమైన స్కోరింగ్‌తో తన సత్తా చాటాడు. 8 సంవత్సరాల విరామం తర్వాత, లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌తో అతను భారత టెస్ట్ జట్టులోకి తిరిగి ప్రవేశించాడు.

# శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్




లండన్ ఓవల్ టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్‌లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్‌లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు ఛాన్స్ ఉంది.ఈ సిరీస్‌లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్‌ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్‌కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్‌లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్‌లో గిల్‌కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్‌గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్‌మన్ మన్ రికార్డును సమం చేశాడు.

# వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్



మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్ లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి.

# కోహ్లి బాత్రూమ్‌లో ఏడవడం చూశా...

**● వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్**

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లి తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లితో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లి కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లిని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నేషనల్ అవార్డ్స్ బెస్ట్ మూవీగా భగవంత్ కేసరి,,

## సుకుమార్ కూతురికి అవార్డు..







ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ హెడ్ , నిర్మాత అశుతోష్ గోవారికర్ ప్రకటించారు. అయితే ఈసారి టాలీవుడ్ సినిమాలకు పంట పండిందనే చెప్పాలి. వివిధ కేటగిరీల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటి పురస్కారాలు దక్కించుకున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. భగవంత్ కేసరి భళా! ఈసారి కేంద్రం ప్రకటించిన నేషనల్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి నిలిచింది. టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. శ్రీలీల, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్ సహా పలువురు కీలక పాత్రలు పోషించారు. సన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. హను-మాన్ కు రెండు అవార్డులు యంగ్ హీరో



తేజ సజ్జా, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రూపొందిన హను- మాన్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటిన ఆ సినిమాకు ఇప్పుడు రెండు క్యాటగిరీల్లో నేషనల్ అవార్డులు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో హను-మాన్ కు అవార్డులు వరించాయి. ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను.. ఆ తర్వాత ఉత్తమ గేయ రచయితగా టాలీవుడ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ కు జాతీయ చలనచిత్ర అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను పురస్కారానికి ఎంపికయ్యారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన బలగం మూవీలోని ఆ పాట.. అందరి హృదయాలను తాకింది. సాంగ్ లోని ప్రతీ ఒక్క లిరిక్ కూడా అద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బేబీ సాయి రాజేష్ కు అవార్డు.. యంగ్ హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లీడ్ రోల్స్ లో నటించిన బేబీ మూవీ.. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయం సాధించింది. గతంలో పలు అవార్డులు కూడా అందుకుంది. ఇప్పుడు జాతీయ పురస్కారాల్లో రెండు అవార్డులు దక్కాయి. ఉత్తమ స్క్రీన్‌ప్లేకి గాను దర్శకుడు సాయి రాజేశ్ ను జాతీయ అవార్డు వరించింది. ప్రేమిస్తున్నా సాంగ్ కు గాను పీవీఎన్ ఎస్ రోహిత్ కూడా బెస్ట్ సింగర్ గా అవార్డు సాధించారు. సుకుమార్ కూతురికి కూడా.. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కుమార్తెకు ఉత్తమ బాల నటిగా అవార్డు వరించింది. గాంధీ తాత చెట్టులో యాక్టింగ్ కు గాను సుకృతి వేణి అవార్డును సాధించింది. బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఆ సినిమాకు పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. తన నటనతో ఆకట్టుకున్న సుకృతి అవార్డుకు ఎంపికయ్యారు.

## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

### చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ




ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శు క్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్టును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

## ఆసక్తికరంగా వచ్చివన వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ం గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.





## రామ్ సినిమాకు కలిసి వచ్చే భాగ్యం..?



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ వచ్చింది. అందులో భాగ్య శ్రీ రోల్ పై ఫ్యాన్స్ అసంతృప్తి తెలిసిందే. కనీసం ఆ సాంగ్ ఉంచినా బాగుండేదని ఫీల్ అవుతున్నారు. కింగ్ డమ్ లో సినిమా ఫ్లో మిస్ చేస్తుందని ఆ సాంగ్ కూడా లేపేశారు మేకర్స్. విజయ్, భాగ్య శ్రీ కెమిస్ట్రీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈ సినిమాపై హోప్స్ పెట్టుకున్న భాగ్య శ్రీకి పెద్ద షాక్ తగిలింది. కింగ్ డం యావరేజ్ టాక్ తో అలా అలా వెళుంది. హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్.. ఐతే ఈ సినిమాపై భాగ్య శ్రీ బోర్స్ చాలా ఎక్కువ అంచనాలే పెట్టుకుంది. ఇంకేముంది ఇది హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్ కి వెళ్లొచ్చు అనుకుంది. కానీ అమ్మడు అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. కింగ్ డమ్ రిజల్ట్ తేలింది. ఇక రామ్ సినిమా ఒకటి ఉంది. ఐతే రామ్ సినిమాలో మాత్రం భాగ్య శ్రీకి మంచి పాత్ర దక్కిందని తెలుస్తుంది. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో భాగ్య శ్రీ రాం లవర్ గా నటిస్తుంది. సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకం అవుతుంది. సినిమాలో రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సినిమాతో భాగ్య శ్రీ కచ్చితంగా ఆడియన్స్ కి రీచ్ అవుతుందని అంటున్నారు. భాగ్య శ్రీ బోర్స్ కింగ్ డమ్ డిజప్పాయింట్ చేసినా రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా మాత్రం నిలబెడుతుందని అంటున్నారు. అది తెలియాలంటే మాత్రం రామ్ సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాలి. రాం ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా నుంచి నువ్వుంటె చాలే సాంగ్ వచ్చింది. ఆ సాంగ్ రామ్ రాశాడని తెలిసిందే. మరి భాగ్య శ్రీ కెరీర్ కి రామ్ సినిమా ఏమేరకు హెల్ప్ అవుతుందో చూడాలి. రామ్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు.

## మహావతార్ నరసింహకు జనం నీరాజనం

పౌరాణిక పాత్రలకు తిరుగులేదని మరోసారి నిరూపించింది 'మహావతార్ నరసింహ' అనే సినిమా. నిజానికి, ఈ సినిమాని హోంబాలే ప్రొడక్షన్స్ వాళ్ళు రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చేవరకు అసలు ఈ సినిమా ఒకటి ఉందని కూడా ఆడియన్స్‌కి తెలియదు. హోంబాలే ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో సినిమాని రిలీజ్ చేయడానికి రెడీ అవ్వడం, తెలుగులో గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడంతో సినిమా మీద చర్చ జరిగింది. తర్వాత వచ్చిన ట్రైలర్ కూడా పెద్దగా ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించలేకపోయింది. కానీ, సినిమా చూసిన వారంతా సినిమా అద్భుతం అంటూ అబ్బురపడుతూ సోషల్ మీడియాలో మౌత్ టాక్ స్ప్రెడ్ చేయడంతో సినిమాకి ఇప్పుడు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. తాజాగా, ఈ సినిమా ఇప్పటివరకు 53 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టినట్లుగా అధికారికంగా ప్రకటించింది సినిమా యూనిట్. ఇప్పటివరకు ఈ సినిమా 53 కోట్ల బాక్స్ ఆఫీస్ గ్రాస్ సాధించినట్లు- వెల్లడించారు. ఈ సినిమాని క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శిల్పా ధావన్ నిర్మించగా, అశ్విన్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాని హిందీలో అనిల్ తడానికి సంబంధించిన ఏ ఏ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూట్ చేయగా, ఒక్కొక్క భాషలో ఆయా భాషల్లో సిద్ధహస్తులైన డిస్ట్రిబ్యూటర్ల చేత రిలీజ్ చేయించారు. దీంతో సినిమా మీద అందరి దృష్టి పడడమే కాదు, సినిమా మంచి టాక్‌తో దూసుకుపోయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమా కంటే కొన్ని చోట్ల ఈ సినిమా బుకింగ్స్‌లో డామినేట్ చేయడం గమనార్హం. దాదాపు వారం గడుస్తోంది.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656